

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# ప్రజాపాలనలో ప్రజలు సుభిక్షం

- పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకొని దాచుకోవడమే
- బీజేపీ, బిఆర్ఎస్ రెండు తోడుదొంగలే
- మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
- మాయ మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రజాపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సోమవారం చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ప్రచార ర్యాలీలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపిసిసి అధికార ప్రతినిధి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, రాష్ట్ర విద్యా కమిషన్ మెంబర్ చారగొండ వెంకటేష్, ప్రజా గాయకుడు వేపూరి సోమన్న, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గచ్చుబాయి నుండి శివాజీ చౌక్, పాలమూరు చౌరస్తా మీదుగా హైదరాబాద్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పదేండ్ల



మిగతా 2లో

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** ఫిబ్రవరి 13వ తేదీన నిర్వహించబోయే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ, నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 11 వ తేదీన మహబూబ్ నగర్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల లో ఎన్నికల ఓటింగ్ పూర్తయిన అనంతరం, ఫిబ్రవరి 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలక దశ అని,అందుకు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, ఓట్ల లెక్కింపు విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండడాలని కలెక్టర్ సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ల తో పాటు, రిటర్నింగ్ అధికారుల పాత్ర కూడా అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ దశనుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియకు రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపును సజావుగా, న్యాయంగా, విశ్వసనీయంగా నిర్వహించ డంలో రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సిబ్బందికి సరైన మార్గదర్శకం చేయాలని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, రిటర్నింగ్ అధికారులు నిష్పక్షపాతంగా అత్యంత జాగ్రత్తతో ఎన్నికల విధివిధానాలను పాటిస్తూ, పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఒక వేళ రీకౌంటింగ్‌కు సంబంధించి ఏవైనా అభ్యర్థనలు వస్తే వాటిని రాతపూర్వకంగా స్వీకరించాలని తెలిపారు. రీకౌంటింగ్‌ను ఆమోదించాలా, తిరస్కరించాలా అనే తుది నిర్ణయం రిటర్నింగ్

మిగతా 2లో

# బీజేపీ గెలుపు పాలమూరుకు మేలు

## - పిలిస్తే పలికే గుండా సంతోష్‌ను గెలిపించండి
## - ఎం.పీ. డీకే.అరుణ



**పాలమూరు సూర్య న్యూస్:** బిజెపి గెలుపుతో పాలమూరుకు అన్నిరకాలుగా మేలు జరుగుతుందని ఎం.పీ. డీ.కే. అరుణ అభిప్రాయపడ్డారు. 21వ డివిజన్లో పిలిస్తే పలికే గుండా సంతోష్‌ను కార్పొరేటర్ అభ్యర్థిగా బిజెపి తరపున బరిలో నిలిచారన్నారు. సోమవారం శ్రీనివాస కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే వేలకోట్ల నిధులతోనే పట్టణాలు, నగరాలు మున్సిపల్ అభివృద్ధి జరుగుతున్నాయని, మేయర్‌గా బిజెపి ఉంటే కేంద్రం నుండి అధిక నిధులు తీసుకు వస్తా అన్నారు. అభివృద్ధి పనులకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40శాతం నిధులు ఇస్తుందని, ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసగించిన కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని, వికసిద్భారత లక్ష్యంగా,ధర్మం కోసం పనిచేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థులని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేట్ అభ్యర్థి గుండా సంతోష్, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు, బిజెపి అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

# గొప్ప సేవా గుణం కలిగిన వ్యక్తి రాజేందర్ రెడ్డిని గెలిపించండి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** 21వ డివిజన్ కార్పొరేటర్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గొప్ప సేవా గుణం కలిగిన వ్యక్తి జి రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే నగరం వేగవంతంగా అభివృద్ధి జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం 21వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజేందర్ రెడ్డికి, 22వ డివిజన్ శ్రీనివాస కాలనీలో జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగులు, వ్యాపారస్తులు, యువత, అన్ని వర్గాల ప్రజలు అమూల్యమైన ఓటును చేతి గుర్తు రాజేందర్ రెడ్డి కి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు గట్టు వెంకట్ రెడ్డి, రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజన్ బోనస్ ఏమైంది.. ఎప్పుడు ఇస్తారు ?

- నారాయణపేటజిల్లాలో వర్షాకాలం బోనస్ 11కోట్ల 89 లక్షల రూపాయలు పెండింగ్
- భగుమంటున్న అన్నదాతలు
- తక్షణమే అన్నదాతలకు బోనస్ డబ్బులు వేయాలని రైతులు డిమాండు

BONUS PAYMENT DETAILS AS ON 01.02.2026

| Sl. No | District | RNR-15048 | Others | SannaRakam Quantity | Actual Bonus Payment | Sanna MSP Paid Quantity | Sanna MSP Paid Amount | Bounus Paid Quantity | Bouns Paid Amount | Balance To be Paid |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Narayanpet | 488833.60 | 571109.60 | 1101589.20 | 550794600 | 1101589.20 | 55.07.94.600 | 863766.8 | 43.18.83.400 | 11.89.11.200 |

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారి విచక్షణ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రాలలో రిటర్నింగ్ అధికారికి తప్ప ఇతరులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, శిస్పక్షపాతంగా చేస్తున్న విధాన్ని వారికి చూపించాలని అన్నారు. ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తవగానే కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. లెక్కింపు అనంతరంఅభ్యర్థుల ఎన్నికల ఫలితాలను, జిల్లా ఎన్నికల అధికారుల అనుమతితోనే ప్రకటించాలని సూచించారు. ఒక వేళ పోటీలో ఉన్న అభ్యర్థులకు సమాన ఓట్లు వస్తె వారికి డ్రా ద్వారా ఫలితాలను నిర్ణయించాలని సూచించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నిక పరిశీలకురాలు కాత్యాయని దేవి మాట్లాడుతూ, ఒక వేళ రికౌంటింగ్ సంబంధించిన విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నియమావళిలో సూచించిన మార్గదర్శకాలను పాటించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అంతకు ముందు, మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లలకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు, వారి విధులు, బాధ్యతలపై వివరంగా అవగాహన కల్పించారు. లెక్కింపు సమయంలో చేయవలసిన పనులను మాక్ శిక్షణ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి చూపించారు. లెక్కింపు సమయంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాలని, అనంతరం బ్యాలెట్ బాక్సులలోని ఓట్లను లెక్కించాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ, పేపర్‌సీల్ అకౌంట్, విసిట్ షీట్‌ను ఓట్ల లెక్కింపు సమయంలో తప్పని సరిగా పరిశీలించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ నవీన్,స్పెషల్ డిప్యూట్ కలెక్టర్ రామిరెడ్డి, ఇంచార్జి జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, డిఇఓ ప్రవీణ్ కుమార్, సియంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, శ్రీకాంత్, నాగరాజ్, రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సీఎం కప్ టోర్నమెంట్లో జిల్లాస్థాయిలో వాలీబాల్‌లో మొదటి బహుమతి సాధించిన చరణ్ తేజ

**పదర. సూర్య న్యూస్.** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించిన సీఎం కప్పు జిల్లాస్థాయి టోర్నమెంట్లో చరణ్ తేజ మొదటి బహుమతి సాధించారు. అమ్రాబాద్ మండలం మాధవానీపల్లి గ్రామానికి చెందిన చెట్టు కింది చరణ్ తేజ అచ్చంపేట గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుచున్నాడు. సీఎం కప్ టోర్నమెంటులో వాలీబాల్ లో మండల స్థాయి డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికై జిల్లాస్థాయిలో మొదటి బహుమతి సాధించారు మొదటి బహుమతి సాధించినందుకుగాను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ చేతుల మీదుగా కప్పుతోపాటు ప్రశంస పత్రం తీసుకున్నారు. చరణ్ తేజ జిల్లాస్థాయిలో చరణ్ తేజ. టీం. మొదటి బహుమతి సాధించి అచ్చంపేట గురుకుల పాఠశాలకు జిల్లాస్థాయిలో మంచి పేరు తెచ్చినందుకు పట్ల అచ్చంపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బాలస్వామి. పిడి శివ. పిఈటి. జ్యోతి. ఉపాధ్యాయులు. చరణ్ తేజ తల్లిదండ్రులు యశోద. మల్లయ్య. మానవానిపల్లి గ్రామస్తులు. విద్యార్థుల తల్లిదండ్రులు. అధికారులు ప్రజాప్రతినిధులు అభినందించి. హర్షం వ్యక్తం చేశారు.

# బైక్ ర్యాలీలో పాల్గొన్న మదనాపురం మండలం బీజేపీ శాఖ



**మదనాపురం సూర్యన్యూస్:** కొత్తకోట పట్టణకేంద్రంలో జరిగినమున్సిపాలిటీ ఎన్నికల చివరిరోజు ప్రచారంలో భాగంగా, మదనాపురం మండల బీజేపీ మండల అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి, మరియు మండల బిజెపినాయకుల ఆధ్వర్యంలోమండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, అభిమానులు, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్నగర్ పార్లమెంటు బిజెపి కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దూకుడు పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొత్తకోట పట్టణంలోని ప్రతి బిజెపి సైనికుడు 11వ తారీకు బుధవారం జరగబోయే మున్సిపల్ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోలింగ్ జరిగే చివరి నిమిషం వరకు కూడా ప్రజలతో మమేకమై బిజెపి పార్టీ తరఫున పోటీచేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థుల కోసం భారీగా ఓట్లు వేయించుకోవాలని,! అత్యధిక మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులను, కార్యకర్తలను, అభిమానులను కోరారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కార్యకర్తకు అభినందనలు తెలియజేశారు.

# సమయం వృథా చేయకుండా చదువు పై దృష్టి కేంద్రీకరించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పదోతరగతిలో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం సమయం వృథా చేయకుండా కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఈరోజు నుంచి పరీక్షలు ముగిసే వరకు ఒక్కో నిముషం విద్యార్థులకు ఎంతో విలువైందని ఆమె తెలిపారు. జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ/జిల్లా వెనకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లాలోని వసతి గృహాల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రేరణ తరగతులకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల గురించి ఒత్తిడికి గురైతే ఫలితాలపై ప్రభావం పడుతుందని, ఎలాంటి ట్రేస్ పెట్టుకోవద్దన్నారు. ఈ ప్రేరణా తరగతులలో సబ్జెక్టుల వారిగా నిష్ణాతులైన ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను శ్రద్ధగా విని, కార్యచరణ ప్రణాళిక ను రూపొందించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని ఆమె భరోసా ఇచ్చారు. గతేడాది కంటే పదిలో ఈ సారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, అందుకోసం విద్యార్థులు ఇప్పటి నుంచే కష్టపడి చదివితే అనుకున్న ర్యాంకు వస్తుందన్నారు. పది లో మీరు మంచి ఫలితాలు సాధిస్తే.. తల్లిదండ్రులు, గురువులు, చదివిన పాఠశాల, పుట్టిన ఊరికి మంచి పేరు తెచ్చిన వారు అవుతారని అన్నారు. ఫలితాల తర్వాత ర్యాంకు సాధించిన విద్యార్థులకు మళ్ళీ ఇక్కడే అభినందన సభ నిర్వహించుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, షెడ్యూల్ కులాల అభివృద్ధి, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లాలోని వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలం సీజన్ బోనస్ ఏమైంది.. ఎప్పుడు ఇస్తారు ?

(మొదటి పేజీ తరువాయి)

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** 2025 వర్షాకాలంకి సంబంధించిన సీజన్‌లో సన్న వడ్లు విక్రయించిన రైతులకు జిల్లాలో చాలా మందికి బోనస్ డబ్బులు జమ కాలేదు రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ చడీచప్పుడు లేదు. ఈ విషయంపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇచ్చిన మాటను నెరవేర్చడానికి వెనుకాడుతున్నారు. రైతులకు ప్రతి సీజన్‌లో పండించిన సన్న వడ్ల వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ అమలు చేస్తామని పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాటిచ్చారు వర్షాకాలంలో సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వమే సేకరించారు ఇంకా జిల్లాలో సగం మందికి బోనస్ డబ్బులు వేశారు ఇంకా సగం మందికి బోనస్ డబ్బులు విడుదల చేయలేదు. నారాయణపేట జిల్లాలో మొత్తం రూ.11కోట్లు 89 లక్షల మేరబోనస్ చెల్లింపులు పేరుకు పోయాయి. రెండు నెలలు కావొస్తున్నప్పటికీ రూపాయి ఇవ్వడం లేదు. రైతులకు బాకీపడ్డ బోనస్‌ను చెల్లించేందుకు వెనుకాడుతుండటంపై ప్రభుత్వాన్ని రైతులు తీవ్ర స్థాయిలో తప్పు పడుతున్నారు. హామీలిచ్చి మోసం చేయడం సరికాదంటున్నారు. వరి పంట సాగులో అనేక ఇబ్బందులు పడ్డ రైతులకు బోనస్‌తో సాంత్వన దొరుకుతుందని అన్నదాతలు ఆశ పడుతున్నారు. కానీ రైతుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లుతోంది. ఇస్తామని చెప్పిన క్వింటాలుకు రూ.500 చెల్లించకపోవడంతో సర్వత్రా నిరసన వ్యక్తం అవుతోంది.

**రైతులకు తీరని నష్టం-**

కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తామని రైతులకు ఆశ పెట్టడంతో దొడ్డు రకానికి బదులుగా సన్నరకం వరి పంట సాగు చేశాం. కానీ ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ ఇప్పటి వరకు దిక్కు లేదు సగం మందికి ఇచ్చి సగం మందికి లేదు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు బోనస్ ఇస్తారో.. ఇవ్వరో కూడా తెలియడం లేదు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. బోనస్ కన్నా ముందు రైతుల ప రిస్థితి బాగుండేది. దొడ్డు రకం వడ్లు పండించేవాళ్లం. బాగా దిగుబడులు వచ్చేవి. పంట పె ట్టుబడి కూడా చాలా తక్కువ ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న బోనస్‌పై ఆశపడి రెండింతలు బాగా నష్టపోయాం బోనస్ 48 వెలు రావాలి

**-రైతు, బాలప్ప**

బోనస్‌పై ఆశతో బాగా నష్టపోయాం..

దొడ్డు రకం వడ్లు పండించినప్పుడు బాగుండే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు బోనస్ ఇస్తామని ఆశ చూపడంతో దొడ్డు రకం వడ్లు వేయడం మానేసి సన్నాలు వేశాను. కానీ ఇప్పటి వరకు బోనస్ ఊసేలేదు. గత సీజన్‌లో బోనస్ ఇవ్వలేదు. మళ్లీ ఈ సీజన్‌లో కోతలు అవుతున్న ఇప్పటివరకూ బోనస్ మాటే సగం మందికి రాలేదు బోనస్ ఆశతో చాలా కౌలు ధరలు పెరిగాయి. ఈసారి అధిక వర్షాలకు పంట దిగుబడి తగ్గింది. రైతులకు చాలా నష్టం వాటిల్లింది.

**- రైతు లక్ష్మణ్ నాయక్**

బోనస్ చెల్లించకుంటే మహాధర్నా చేస్తాం

రైతులకు ఇస్తామన్న బోనస్ సకాలంలో చెల్లించకుంటే రైతుల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తాం. ఈ వర్ష కాలం సీజన్‌లో బోనస్ ఇస్తామని సర్కారు చెప్పడంతో సన్నరకం వడ్లు పండించాం. నాకు 46 వెలు రావాలి పెట్టుబడులు.. మరోపక్క తెగుళ్లు ఆశించడం.. పంట దిగుబడులు తగ్గడం, మరో పక్క పంటకు ధర లేకపోవడం వల్ల బాగా నష్టం వాటిల్లింది

**-రఘుపతి రెడ్డి రైతు**

సూర్య పత్రిక జిల్లా ప్రతినిధి సివిల్ సప్లై డీ ఏం వివరణ కోరాగ నారాయణ పేట జిల్లాలో ఇంకా చాలా మంది రైతులకు సన్న వడ్ల బోనస్ డబ్బులు రాలేదు 11కోట్లు 89 లక్షల రూపాయలు రైతులకు చెల్లించాలి పెండింగ్ లో ఉన్న మాట వాస్తవమే ప్రభుత్వం ఎప్పుడు నిధులు వస్తె అప్పుడు రైతులకు జమ చేస్తుందన్నారు

# ప్రజాపాలనలో ప్రజలు సుభిక్షం

(మొదటి పేజీ తరువాయి)



బిఆర్ఎస్ పాలనలో దోచుకుని దాచుకోవడమే తప్ప అభివృద్ధి పట్టించుకోలేదని మంత్రి మండిపడ్డారు, అధికారంలో ఉన్నప్పుడు చెయ్యని అభివృద్ధి, ప్రతిపక్షంలో ఉండి ఏం ఒరగబడతామని ఓట్లు అడుగుతున్నారని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు, బిఆర్ఎస్, బిజెపి రెండు తోడు దొంగ లేనని, మళ్లీ మోసం చేసేందుకు ముద్దుకు వస్తున్నారని ప్రజలు గమనించాలని మంత్రి సూచించా రు, మున్సిపల్ ఎన్నికల్లో కల్వకుర్తిలో కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని దీమా వ్యక్తం చేశారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందించామని ప్రజలకు వివరించారు, 200 వరకు ఉచిత విద్యుత్తు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అందిస్తూ పేద ప్రజలను ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు, మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని మాయ మాటలు చెప్పే ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మొద్దని ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు, మళ్లీ మోసం చేసేందుకే ఓట్లు అడుగుతున్నారని, మోసపోయే స్థితిలో ప్రజలు లేరని మంత్రి వివరించారు, పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే 22 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ప్రజలకు సూచించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల ప్రజాపాలనలో మున్సిపాలిటీ అభివృద్ధికి 70 కోట్ల రూపాయలు వేచించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు, మున్సిపాలిటీ కే దాదాపు 400 వరకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, నిర్మాణాలు కూడా దాదాపు పూర్తి కావడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, పేద ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు, కల్వకుర్తి మున్సిపల్ అభివృద్ధికి మరో వంద కోట్ల రూపాయలు మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు, కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నమన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని, 22 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, గాయకుడు వేపూరి సోమన్న పాటలతో ప్రచారం హోరెత్తించారు, డప్పు సప్పులతో ప్రధాన కూడళ్లలో సద్దడి నెలకొంది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆయా వార్డుల అభ్యర్థులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# రేషన్ బియ్యం లబ్ధిదారులు అమ్ముకుంటే రేషన్ కార్డు తొలగిస్తావు తాసిల్దార్ పాండు నాయక్



**పెద్దమందడి సూర్యన్యూస్:** రేషన్‌డీలర్ షాపులో బియ్యం తీసుకుని బయట విక్రయిస్తే రేషన్‌కార్డు తొలగిస్తామని తాసిల్దార్ తాసిల్దార్ హెచ్చరించారు ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు రేషన్ లబ్ధిదారులు రేషన్ బియ్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు రేషన్ బియ్యాన్ని బయటకు అమ్ముకుంటే నాకు మాకు సమాచారం వస్తే చర్యలు తీసుకుంటామన్నారు ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు బయట వాళ్లకు అమ్ముకుంటున్నారని మాకు సమాచారం వస్తుందని అన్నారు బయటి వాళ్లు ఎవరైనా తీసుకున్న వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు శేషం షాపులో దొడ్డు బియ్యం ఎత్తు వేసి రేషన్ షాప్ లో సన్న బియ్యం ప్రభుత్వం ఇస్తుంది రేషన్ లబ్ధిదారుల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు

## తీగలే లాగాలేదు, అప్పుడే ఒరిగిన విద్యుత్ స్తంభం



**రేవల్లి సూర్య న్యూస్ :** మండలంపరిధి లోని కొత్త బాండారయిపాకుల గ్రామం వద్దా నూతనంగా 33కె వి /11కె వి విద్యుత్ ఉపకేంద్రం నిర్మిస్తున్నారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం నుండి విద్యుత్ సరఫరా కోసం సమీప గ్రామాలకు కొత్తగా 11కెవి విద్యుత్ లైన్‌లు వేస్తున్నారు. కాగ విద్యుత్ ఉపకేంద్రం నుండి నాగపూర్ గ్రామానికి కూడా కొత్తగా 11కెవి లైన్ కోసం విద్యుత్ స్థంబాలు పాతడం జరిగింది. ఇంకా వాటిపై తీగలు బిగించక ముందే వాటిలో కొన్ని స్తంబాలు ఒరిగిపోతున్నా యి. ఈ తప్పు ఎవరిది అని నాగపూర్ గ్రామ ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న లైన్ లో ఇప్పుడే ఇంత నాసిరకంగా పనులు ఉంటే, రాబోయే కాలంలో వాటివల్లా ఎన్ని కష్టాలు, సమస్యలు వస్తాయో అని, వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయో అని ఆవేదన వెలిబుచ్చారు.తీగలు భీగించక ముందే సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి నాసిరకం పనులు చేస్తున్న విద్యుత్ కాంట్రాక్టర్ ను పనులు నాణ్యత తో చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పోలీస్ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్పీ డి.జానకి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ముగిసినందున రోడ్లపై ప్రచారం చేయడం, సభలు, ర్యాలీలు, నినాదాలు నిర్వహించడం,వాహనాల ద్వారా ప్రచారం చేయడం గుంపులుగా సంచరించడం వంటి చర్యలు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతియుత, న్యాయసమ్మత ఎన్నికల నిర్వహణకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల రోజున జిల్లా పోలీసులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండి పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటర్ భయరహితంగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలతో పాటు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఫ్లాగ్ మార్చ్ గడియారం చివరస్తా నుండి ఎస్‌బీఐ రోడ్, వీరన్నపేట్, బండ్లగిరి రామ్ మందిర్ చౌరస్తా, గ్రంథాలయం మీదుగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది.కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ హజాజుద్దీన్, వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులపై నిశిత పరిశీలన జరపాలి

### - మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్




**నారాయణపేట జిల్లాప్రతినిధి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి హాజరై మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు ఉదయం 9 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా ? లేదా ? అనేది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా ?లేదా ? అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేవా? అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్ మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అనేది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్‌లు జరిగితేవాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆమె హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవ్వరూ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపికలోని అంశాలను పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు ఆమె సూచించారు. శిక్షణ తరగతుల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మున్సిపల్ ప్రత్యేక అధికారులు రాజేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల పియంశ్రీ జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 'చెలిమి' కార్యక్రమం

### - విద్యార్థుల మానసిక ఉల్లాసం, సామాజిక అభివృద్ధికి దోహదం - ఎంఈఓ చంద్రశేఖర్




**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, భావోద్వేగ సమతుల్యత మరియు సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని సోమవారం 'చెలిమి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి చంద్రశేఖర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా మానసిక ఒత్తిడిని అధిగమించడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం వంటి అంశాల్లో 'చెలిమి' కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి అంతర్లీన ప్రతిభను వెలికితీయాలని సూచించారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 'చెలిమి' వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భావోద్వేగ స్థిరత్వం, ఆత్మవిశ్వాసం, పాజిటివ్ ఆలోచన విధానం పెరుగుతాయని అన్నారు. అనంతరం కథలు, ఆటలు, గ్రూపు చర్చలు, సృజనాత్మక కృత్యాల ద్వారా సామాజిక స్పృహ, ఒత్తిడి నిర్వహణ, స్నేహపూర్వక సంబంధాల అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, నోడల్ టీచర్ ఎస్. చంద్రశేఖర్, నీల శ్రీధర్, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు సతీష్, శ్యాంసుందర్, అజ్మతుల్లా, శ్రీనివాసులు, కల్పన, శ్యామల గౌరి, శ్రీలత, జ్యోతి, రాజు, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎలక్షన్లకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు : జిల్లా ఎస్పీ



**గద్వాల సూర్యన్యూస్:** పురపాలక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. ఫిబ్రవరి 11-02-2026న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్‌చార్జులు మరియు పోలీస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, గత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా పూర్తయ్యాయని గుర్తుచేస్తూ, ఇదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికలు కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలని సూచించారు. రూట్ మొబైల్ డ్యూటీలో ఉన్న సిబ్బంది రేపు ఉదయం 8 గంటలకు జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని, అక్కడి నుంచి వాహనాలు, అవసరమైన సామగ్రి కేటాయించబడుతాయని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ తరలింపు సమయంలో పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని, పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ బాక్సులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరే వరకు భద్రత కల్పించాలని ఆదేశించారు. ప్రతి రూట్ మొబైల్‌కు హెడ్ కానిస్టేబుల్ ఇన్‌చార్జిగా ఉంటారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, మద్యం, ప్రచార సామగ్రి, ఆయుధాలు తీసుకురాకుండా కఠినంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, నగదు లేదా మద్యం పంపిణీపై నిరంతర నిఘా ఉంచాలని, సోషల్ మీడియాలో పుకార్లపై పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. డ్రై డే సందర్భంగా 09-02-2026 సాయంత్రం 5 గంటల నుంచి 12-02-2026 ఉదయం వరకు, అలాగే 13-02-2026 రోజున మద్యం దుకాణాలు మూసివేయాలని తెలిపారు. నేటి సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, ఆ తరువాత ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. శంకర్, డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుల్స్ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.... అభివృద్ధి చేస్తా

### - 22 వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డి



**పాలమూరు సూర్యన్యూస్:** ప్రజలంతా ఆశీర్వదించి బిజెపి కమలం గుర్తుకు ఓటువేసి తనను కార్పొరేటర్‌గా గెలిపిస్తే డివిజన్‌ను అభివృద్ధిచేసి చూపిస్తానని 22వ డివిజన్ బిజెపి అభ్యర్థి మర్రి జ్యోతి రాఘవరెడ్డిఅన్నారు. సోమవారం పద్మావతి కాలనీ, ధనలక్ష్మి కాలనీలో, పంచముఖి ఆంజనేయస్వామి కాలనీలో గడపగడప తిరుగుతూ ప్రచారం చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, సిసి రోడ్లు, మురుగు కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి వసతితో పాటు డివిజన్ సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## యువకుడిగా ముందుకొచ్చా.. ఆశీర్వదించండి

### - 20వ డివిజన్ బిజెపి అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** డివిజన్‌ను అభివృద్ధి చేసేందుకు బిజెపి తరపున యువకుడిగా బరిలోకి దిగానని, ప్రజలందరూ ఆశీర్వదించి బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి కార్పొరేటర్‌గా గెలిపించాలని 20వ డివిజన్ అభ్యర్థి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పార్టీ శ్రేణులు, యువకులతో కలిసి డివిజన్లో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని మాట్లాడారు. డివిజన్లోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు కృషి చేస్తానని ఓటర్లను అభ్యర్థించారు.సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ కెమెరాలు, మౌలాలిగుట్ట ప్రజల కోసం రైల్వే అండర్పాస్ ఏర్పాటు చేస్తానని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటూ దోపిడీ లేని పాలన అందిస్తానన్నారు. అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

## పరీక్షలు మీ ప్రతిభను పరీక్షించడానికి మాత్రమే - మీ విలువను కాదు

### - అందుకే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి

### - డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ




**అచ్చంపేట సూర్యన్యూస్:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం అచ్చంపేట పట్టణంలో సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రియమైన పదవ తరగతి విద్యార్థులారా, మీ అందరికీ శుభాకాంక్షలు. మీ విద్యా జీవితంలో అత్యంత ముఖ్యమైన సంవత్సరం పదవ తరగతి. ఇది కేవలం పరీక్షల సంవత్సరం మాత్రమే కాదు– మీ భవిష్యత్ దిశను నిర్ణయించే బలమైన పునాది. ఈ సంవత్సరం మీరు మూడు విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,క్రమబద్ధమైన చదువు – ప్రతిరోజూ కొద్దిగా అయినా చదవాలని, టైమ్ మేనేజ్‌మెంట్ టైమ్ టేబుల్ తయారు చేసి పాటించాలని, రివిజన్ అలవాటు–చదివింది మళ్లీ మళ్లీ పునశ్చరణ చేయాలని భయపడాల్సిన అవసరం లేదని. సరైన ప్రణాళికతో చదివితే పదవ తరగతి చాలా సులభంగా పూర్తి చేయవచ్చు. మీ టీచర్లు, తల్లిదండ్రులు మీకు అండగా ఉంటారని. పరీక్షలు మీ ప్రతిభను పరీక్షించడానికి మాత్రమే – మీ విలువను కాదని. అందుకే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచిస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల మేనేజ్మెంట్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి చూస్తే ఇలా... ప్రయాణం చేసేదేలా...?

- కంకర తేలిన రోడ్డు.. నరకప్రాయమైన ప్రయాణం
- కంకర పోసి తారు వేయని అమ్మాయి పల్లి బేక్యం రహదారి
- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న స్థానిక అధికారులు





22 బేక్యం టు అమ్మాయి పల్లి బీటీ రోడ్డు కోసం కంకర వేసి వదిలేసిన దృశ్యం

**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అభివృద్ధి శూన్యం పాలకులు మారుతే అభివృద్ధి జరుగుతుందని ప్రజల ఆశ నిరాశే దానికి నిదర్శనమే ఈ రోడ్డు... రోడ్డు నిర్మాణ పనుల కోసం తవ్వేసి, ఏండ్లు గడుస్తున్నా పనులు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంట ున్నారు. రోడ్డుపై తేలిన కంకర రాళ్లవల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతు న్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నంబావి మండలంలోని అమ్మాయిపల్లి గ్రామం నుండి బేక్యం గ్రామం వరకు దాదాపు 4 కిలోమీటర్లు నూతన రోడ్డు వేయడానికి రోడ్డు తవ్వి కంకర రోడ్డు వేసి అలానే వదిలేశారు. దీంతో రోడ్డుపై ఉన్న కంకర వల్ల ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి కింద పడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ వాహనదారులు గాయాలపాలవుతున్నారు. వాహనాలు వెళ్లేటప్పుడు రాళ్లు కనిపించక లేస్తున్న దుమ్ము వల్ల పరిసర ప్రాంతాల వారు శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నారు. రోడ్డు బాగు చేస్తారని ఆశపడితే, ఉన్న రోడ్డును తవ్వేసి అలానే వదిలేశారు.రహదారి చూస్తే ఇలా... ప్రయాణం చేసేదేలా...? అంటూ ప్రయాణికులు తీవ్ర అగ్రహానికి లోనైతున్నారు.కంకర తేలిన రోడ్డు.. నరకప్రాయమైన ప్రయాణం.అన్ని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నంత అధికారులు స్పందించి వెంటనే ఈ రోడ్డుకు తారు వేసి ప్రయాణానికి యోగ్యంగా మార్చాలి అని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో స్థానికులు ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆ గ్రామాల ప్రజలు ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

**–చోద్యం చూస్తున్న స్థానిక అధికారులు**

జిల్లా కేంద్రం నుండి చిన్నంబావి మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ రహదారి పక్కనుండే వెళ్లాలి.అయినా అధికారులు చూసి చూడనట్టుగా వెళ్తున్నారు. అలాగే మండల స్థాయి అధికారులు వివిధ అవసరాల రిత్య లేదా గ్రామాల పర్యవేక్షణలో భాగంగా గ్రామాలకు వెళుతూ ఉంటారు అయినా అధికారులు ఈ రహదారిపై కంకర వేసి వదిలేసిన చూసి చూడనట్టుగా వ్యవహరిసు న్నారా. ప్రభుత్వం కోట్లు వెచించి నిధులు కేటాయించిన అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఈ రహదారి అసంపూర్తిగా మారింది అధికారుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులు వాహనదారు లకు ఇబ్బందులు తప్పడం లేదు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు ఎలాంటి కసరత్తు చర్యలు ముందుకు సాగడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

***– రెండు కోట్ల 37 లక్షలు నిధులతో పనులు ప్రారంభం***

గత ప్రభుత్వం అయంలో గ్రామాలు గ్రామాలకు వెళ్లే రహదారల అభివృద్దె దెయ్యంగా కోట్లు పెట్టి రహదారుల అభివృద్ధి కి శ్రీకారం చుట్యారు అందులో భాగంగా అమ్మాయిపల్లి గ్రామం నుండి బెక్యం గ్రామానికి రెండు కోట్ల 37 లక్షలు తో బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు గత ప్రభుత్వ హయాంలో ప్రతి పనులను ప్రారంభించిన ఏండ్లు గడుస్తున్నా నేటికీ రహదారి నిర్మాణం పూర్తి కాలేదు అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా ఎవరి నిర్లక్ష్యం అయితే ఏంటి కానీ ప్రయాణికులు వాహనాదారులు ప్రజలకు ఈ రోడ్డు శాపంగా మారింది. ప్రభుత్వాలు పాలకులు కాంట్రాక్టర్లు స్పందించి కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాటు చేస్తున్న ఈ రహదారి నిధులు పక్కదారి పట్టకుండా తక్షణమే ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

***–దుమ్ము భరించలేకపోతున్నాం.. వెంకటయ్య బెక్కెం***



కంకర రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే విపరీతమైన దుమ్ము వస్తోంది. దుమ్ము కళ్లల్లో నిండిపోయి అవస్థలు పడుతున్నాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కల్వర్టులను ఏర్పాటు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నాడు కంకర పోసి ఏండ్లు గడుస్తున్నా ఇంత వరకు తారు వేయడం లేదు.తక్షణమే అధికారులు స్పందించి త్వరగా తారు (బిట్టి). రోడ్డు వేయించి ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

***–టైర్లు పాడవుతున్నాయి.. కురుమయ్య డ్రైవర్***



మా గ్రామానికి వెళ్లే రోడ్డుపై కంకర పోసి వదిలేశారు. తారు పోయకపోవడంతో రోడ్డు మీద వెళుతున్నప్పుడు వాహనాల టైర్లు పాడవుతున్నాయి. లోడు వాహనాలను ఈ కంకర రోడ్డుపై వెళ్తుంటే టైర్లు పగిలి పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి ఈ రోడ్డు మీదుగా ప్రయాణం ఇబ్బందికరంగా మారింది.కావున తక్షణమే బిటి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

***– త్వరలో ప్రారంభిస్తాం. మస్తాన్ పంచాయతీరాజ్ ఏఈ***

అమ్మాయి పల్లి నుండి బెక్కెం బీటీ రోడ్డు నిర్మాణం కంకర పోసి వదిలేసింది వాస్తవమే కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరలో ప్రారంభిస్తాం మార్చి చివరి వరకు రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం.

## ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తా

### - కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి

### - 8వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతి నరేందర్







**పాలమూరు సూర్య న్యూస్:** ప్రజా చేసే లక్ష్యంగా పనిచేసేందుకు బరిలో నిలిచానని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 8వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి మూశ సరస్వతీ నరేందర్ అన్నారు. సోమవారం 8వ డివిజన్ పరిధిలోని పాలకొండ, తండా, సుబ్రహ్మణ్య కాలనీ, భాగ్యనగర్లో ఓటర్లను కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇల్లు, భూ సమస్య, పింఛన్లు, రోడ్లు, డ్రైనేజీల సమస్యలపై ఓటర్లు గుర్తు చేయగా తాను గెలిస్తే డివిజన్లోని ప్రతి సమస్యను పరిష్కారం చేసేందుకు సిద్ధంగా ఉన్న అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని, మురుగు కాలువలు, డ్రైనేజీలు, హైమాస్ లైట్లు, సిసి రోడ్లు, వాకింగ్ ట్రాకు, హైమాస్ లైట్లు మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కార్పొరేటర్‌గా గెలిపిస్తే ఆడబిడ్డల పెళ్ళికి చూస్తే మెట్టెలు ఆర్థిక సహాయం చేస్తానని, నిరుపేదల ఇంటి నిర్మాణం, ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హైమాస్ లైట్లు బోర్వెల్‌లో పంపుసెట్లు ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తానని నవరాత్రి ఉత్సవాల్లో మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేస్తానని, చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. డివిజన్‌ను మరింత వేగవంతమైన అభివృద్ధికోసం తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## 6వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామిని గెలిపించాలని విస్తృత ప్రచారం





**పాలమూరు సూర్యన్యూస్:** 6వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అనుపటి రామస్వామి గెలుపును కాంక్షిస్తూ. సో మవారం ఆయన నాయకులు, అభిమానులు యువకులు మహిళలు ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేశారు. ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనుపటి రామస్వామి మాట్లాడుతూ కార్పొరేటర్‌గా తనను ఆదరించి గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని చెప్పారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా అన్నారు. డివిజన్లో 33 కెవి లైన్ తొలగింప చేస్తానని, డ్రైనేజీలు, మురుగు కాలువలు ఏర్పాటుచేసి పరిశుభ్రమైననగరంగా తీర్చిదిద్దుతానన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు, పింఛన్లు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు.చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కమలం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

### - ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా

### - 2వ డివిజన్ బిజెపి అభ్యర్థి ఇమ్మడి రాఘవేందర్



**పాలమూరు సూర్య న్యూస్:** బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని 2వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి ఇమ్మడి రాఘవేందర్ అన్నారు.సోమవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేసి నెంబర్-1 డివిజన్‌గా తీర్చి దిద్దుతానన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ కెమెరాలు, మంచినీటి వసతి వీధి దీపాలు,నూతన సీసీ రోడ్ల నిర్మాణం, స్మశాన వాటిక, కమ్యూనిటీ హాలు, బీసీ కాలనీ రైల్వే అండర్పాస్ ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందల్లే కుండా చూస్తా అన్నారు. అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## శాంతి భూషణ్ గెలుపుతోనే డివిజన్ అభివృద్ధి సాధ్యం

### - మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింలు



**పాలమూరు సూర్య న్యూస్:** రెండవ డివిజన్ కార్పొరేటర్‌గా శాంతి భూషణ్ గౌడ్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింలు అన్నారు. సోమవారం శాంతి భూషణ్ గౌడ్‌ను ఇప్పించాలని కోరుతూ ఏనుగొండలో పార్టీ నాయకులు అభిమానులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శాంతి భూషణ్ మాట్లాడుతూ ఒక్కసారి కార్పొరేటర్‌గా గెలిపించాలని, డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని, అర్హులకు ఇల్లు, పింఛన్లు, సిసి రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సదుపాయం కల్పిస్తానన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించండి

- తక్షణమే డివిజన్ అభివృద్ధికి శ్రీకారం చుడుతా
- మొదటగా ఊరగుట్ట నాయి బ్రాహ్మణ కాలనీ ఇళ్ల మధ్య సిసి రోడ్డు
- 21వ డివిజన్ అభ్యర్థి జి రాజేందర్ రెడ్డి







**పాలమూరు సూర్యన్యూస్:** కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి తనను గెలిపించాలని 21 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి జి.రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కాంగ్రెస్ యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి విస్తృతంగా డివిజన్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని డివిజన్ అభివృద్ధికి చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. తాను గెలిచిన తక్షణమే అంతర్గత రోడ్లన్నీ సిమెంటు రోడ్లుగా మారుస్తానని, మొదటగా ఊరగుట్ట, నాయి బ్రాహ్మణ కాలనీ, నాలుగో తరగతి ఉద్యోగుల ఇళ్ల మధ్య నిర్మిస్తానన్నారు.విద్యుత్ స్తంభాలను సరిచేసి, వీధిలైట్లు ఏర్పాటు చేస్తానన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రభుత్వం మంజూరు చేయనున్న రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అర్హులైన వారందరికీ ఇప్పిస్తానని తెలిపారు. ఆంజనేయ స్వామి దేవాలయం ప్రహరీషెడ్డు, కమ్యూనిటీ హాల్ అవసరమని, డివిజన్లోని అన్ని కుటుంబాల పిల్లలకు ఉన్నత చదువులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తానని చెప్పారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ డప్పు బృందం ప్రదర్శనలు, అభిమానుల నినాదాల హోరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

### - అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెడతా

### - 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింహులు యాదవ్



**పాలమూరు సూర్యన్యూస్:** గ్యాస్‌స్టవ్ గుర్తుపై ఓటువేసి కార్పొరేటర్ గాఆదరించి గెలిపిస్తే తనకున్న అనుభవంతో డివిజన్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కార్పొరేషన్‌లో మొదటి స్థానంలో నిలుపుతానని 2వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి పెద్ద గొల్ల నర్సింలు



యాదవ్ అన్నారు. కార్పొరేటర్ గా గెలిపించాలని కోరుతూ ఆదివారం కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి ఆదివారం శ్రీరామ కాలనీ, ఏనుగొండ బీసీ కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. డివిజన్‌లో సిసి రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు నిర్మాణం చేపట్టి డివిజన్ రూపు రేఖలు మారుస్తానన్నారు. అర్హులకు ఇల్లు, పింఛన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. అమూల్యమైన ఓటు గ్యాస్ సిలిండర్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## 25వ డివిజన్‌లో బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి విస్తృత ప్రచారం



**పాలమూరు సూర్యన్యూస్:** 25వ డివిజన్ బిజెపి అభ్యర్థి షేరి రతంగా పాండురంగారెడ్డి సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. యువకులు, బిజెపి నాయకులతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలో ప్రదర్శనగా వెళ్లి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిసి రోడ్లు,డ్రైనేజీలు, మంచినీటి సదుపాయం మౌలిక వసతుల ను కల్పిస్తానని చెప్పారు. అర్హులైన పేదలకు ఇల్లు, పెన్షన్లు ఇప్పిస్తా అన్నారు. డివిజన్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం కల్పించేందుకు కార్పొరేటర్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



## ఎదిర 5వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి లలిత భానుచందర్‌కు జననీరాజనం

### - గెలుపును కాంక్షిస్తూ ఆటపాటలు, డప్పు, డోలు నృత్యాలు







**పాలమూరు సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎదిర 5వ డివిజన్ అభ్యర్థి లలిత భానుచందర్ ఆదివారం చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు నీరాజనం పలికారు. లలిత గెలుపును కాంక్షిస్తూ వాడవాడలో మహిళలు బొడ్డెమ్మలాడుతూ పాటలు పాడి స్వాగత హారతులు పట్టారు. చివరి రోజు ప్రచారం కావడంతో ఆమె వందలాదిమంది కాంగ్రెస్ అభిమానులు, మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. డప్పు, డోలు వాయిద్యాల మోతలు, నినాదాలహోరుతో జోరుగా ప్రచారం జరిగింది. ప్రజల ఆదరాభిమానాలతో ఆశీర్వదించి తమ విలువైన ఓటును చేతి గుర్తుకు వేసి గెలిపించాలని,ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజా శ్రేయస్సుకు పాటు పడతామని లలితా భానుచందర్ ఓటర్లను అభ్యర్థించారు.

## మహిళా సమైక్య భవనం పనులను మల్టీపర్పస్ వర్కర్లతో చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి





**గండీడ్ మేజర్‌న్యూస్:** కొండాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మహిళ సమైక్య భవనం పనుల కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగిస్తూ, మల్టీపర్పస్ వర్కర్లతో పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శిని ఇదేమిటని ప్రశ్నిస్తున్న గ్రామస్తులను పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తూ నా ఇష్టం ఉన్నట్లు పనులు చేయిస్తా అడగడానికి మీరెవరు. కేసులు పెట్టించి జైల్లో వేయిస్తానని భయభ్రాంతులకు గురి చేస్తుందని కొండపూర్ గ్రామ ప్రజలు అధికారుల ముందు వారి గోడును వెల్లబోసుకున్నారు. సోమవారం గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోయి పంచాయతీగా కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 ఫిబ్రవరి 2026

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జగన్నాథం



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్;** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఈరపగా దావీద్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరంగాపురం మండల సింగిల్విండో చైర్మన్ జగన్నాథం నాయుడు ఆ కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దామోదర్ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జగతి నాయుడు గ్రామ ఉప సర్పంచ్ సామెల్ గ్రామ వార్డు నెంబర్ చింతలయ్య మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, రాము, అశోక్, శ్రీరామ్, పరశురాం, ధర్మన్న ,స్వామి, శివ, గంగన్న, రమేష్ ఎరుకలి లోకి, తెలుగు రాజు, కావలి సురేష్,ఎల్ల స్వామి పాల్గొన్నారు

# సార్వత్రిక కార్మిక సమ్మెలో పాల్గొందాం



**గోపాలపేట సూర్య :** ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెలో పాల్గొనాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె నోటీసులు సర్పంచ్ శేఖర్ కార్యదర్శి కాశన్నకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు గ్రామ పంచాయతీలలో కేవలం 9500 రూపాయల వేతనాలను మల్టీపర్పస్ పేరుతో అన్ని కేటగిరీలకు ఒకే రకమైన వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు సమ్మెకు కనీస వేతనాల హక్కు సామాజిక భద్రతపై ఉక్కు పాదం మోపుతున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతలపెట్టామని ఈ సమ్మెలో మనమంతా భాగస్వామ్యం అవుదామని తెలిపారు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనాలకు 26,000గా నిర్వహించాలని మున్సిపల్ జిపి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని ప్రతి నెల సకాలంలో వేతనాలు ఇవ్వాలని జీవో 51 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివాజీ కారోబార్ జగపతిరావు అంజి వాజిద్ రాజు అశోక్ సాయమ్మ కురుమయ్య అంజి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి టీచర్ మృతి పట్ల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఆర్థిక సహాయం అందజేసిన సూర్య గంగమ్మ రవి

**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్ చిట్టెమ్మ గుండె నొప్పితో మృతి చెందిన విషయం ఎమ్మెల్యే మెగా రెడ్డికి తెలపడంతో ఎమ్మెల్యే స్పందించి స్థానిక సర్పంచ్ సూర్య గంగమ్మ రవి ఆర్థిక సాయం అందజేశారు మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే మధురా రెడ్డి ప్రజల సంతాపం తెలిపారు మరియు అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మెజారిటీ సహకారంతో అంగన్వాడీ అండ్ హెల్పర్స్ ఎవరు చనిపోయిన కూడా ఆర్థిక సాయం చేస్తున్నట్లు మంగంపల్లి అంగన్వాడీ టీచర్ నారాయణమ్మ తెలిపారు గతంలో కూడా వెల్టూర్లో అంగన్వాడీ హయామృతి చెందడంతో ఆర్థిక సాయం చేసినట్టు వారు తెలిపారు ప్రభుత్వం నుండి మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు వారితోపాటు అంగన్వాడీ టీచర్లు అధ్యక్షురాలు రమాదేవి నారాయణమ్మ రాఘవేంద్రమ్మ రాణి తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర గుట్ట చెక్పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. వినీత్

## - వాహనాలను పకడ్బందీగా తనిఖీ నిర్వహించాలి - సైలెన్స్ పీరియడ్‌లో ప్రచారం నిషేధం

## - ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** మున్సిపల్ఎన్నికల నేపథ్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ గారు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద జరుగుతున్న వాహనాల తనిఖీ విధానాన్ని స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర అనుమానాస్పద వస్తువుల తరలింపును కట్టడి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది సంఖ్యను పెంచి తనిఖీలను మరింత కఠినంగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా వాహనాలను తనిఖీ చేసి, తనిఖీలు నిర్వహించే విధానంపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రచారం నిషేధం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం సైలెంట్ పీరియడ్ కొనసాగుతున్నందున, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సైలెంట్ పీరియడ్ లో బహిరంగ సభలు ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం ఇతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులు డిజిటల్ ప్లాట్ఫారం ద్వారా కూడా ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ సమయంలో మద్యం డబ్బు ఇతర విలువైన వస్తువులను పంచరాదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా, స్వేచ్ఛాయుతమైన మరియు నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు నరేష్, చెక్పోస్ట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం పెద్ద దగడ

## - మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరిన శివ స్వాములు



**చిన్నంబావి /సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామం భక్తి మయమైంది. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. గత 41 రోజులుగా కఠినమైన శివస్వాముల దీక్షలో ఉన్న మాలధారులు సోమవారం ఇరుముడులు కట్టుకుని “హర హర మహాదేవ” నామస్మరణల మధ్య శ్రీశైలం మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మాలధారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగగా, భక్తుల హృదయాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా శివస్వాములు మాట్లాడుతూ, 41 రోజుల శివ దీక్ష అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, మనిషిని సన్మార్గంలో నడిపించి ఆత్మశుద్ధికి దారి చూపే పవిత్ర క్రతువని అన్నారు. దీక్షలో భాగంగా పాటించే కఠిన నియమాలు మనిషిని దురలవాట్లకు దూరం చేసి భక్తి, క్రమశిక్షణ, సహనం వంటి విలువలను నేర్పుతాయని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, శివ దీక్ష వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, జీవితంలో సద్గుణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. మాలధారులు దీక్ష సమయంలోనే కాకుండా యాత్ర ముగించుకుని తిరిగి వచ్చిన తరువాత కూడా అదే నియమ నిష్ఠలను, భక్తి భావాన్ని కొనసాగించాలని సూచించారు. సమాజంలో అందరి ప్రేమాభిమానాలు పొందే విధంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, మాలధారులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం భక్తి రసధారతో పులకించిపోయింది.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడు

## - ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ చివరలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడు సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా నీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలి అని అధికారులను ఆదేశించారు. మొక్కలు చనిపోతే బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ,గ్రామంలోని ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు ఉపయోగపడే విధంగా పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనుల ప్రగతిని, కొలతలను పరిశీలిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పని చేసిన వారికి అధిక కూలి లభిస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలోని కూలీలు అందరూ వంద రోజుల పనిదినాలను పూర్తిగా వినియోగించుకోవాలని, పనిస్థలాల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఎంపీఓ రామస్వామి, ఏపీఓ ధనుంజయ రాజు, సీనియర్ మేటి అంజమ్మ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఎండిన చెట్లు వాహనాల రాకపోకలకు ఇక్కట్లు



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండలంలో వివిధ ప్రధాన రహదారుల వెంట ఇరువైపులా ఎండిపోయిన చెట్లు (వృక్షాలు) వాహనదారుల రాకపోకలకు ఇక్కట్లుగా మారాయి, ఎప్పుడు ఏ క్షణాన ఏ చెట్టు కూలి పడి ఎవరికి ఏ ప్రమాదం జరుగుతుందో నని ఆందోళన వ్యక్తం అవుతుంది, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారి వెంట తెలకపల్లి మండలంలోని రాకొండ, తెలకపల్లి, దాసుపల్లి గేటు, రాంరెడ్డిపల్లి, చిన్న ముద్దునూరు, అనంత సాగర్ గేటు, జమ్మిసాపూర్ గేటు, తదితర చోట్ల రోడ్డుకు ఇరువైపులా వేపవృక్షాలు ఎండిపోయి కూలెందుకు సిద్ధంగా ఉన్నాయి, నిత్యం వాహనదారుల రద్దీ ఉంటుండడంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, సమస్య పట్ల ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి ప్రజలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించు కోవడం లేదని విమర్శిస్తున్నారు, అదే విధంగా తెలకపల్లి నుంచి లింగాల రూటులో ప్రధాన రహదారికి ఇరువైపులా తెలకపల్లి, కమ్మారెడ్డి పల్లి, గౌరెడ్డిపల్లి, గోలగుండం, జంగమోనిపల్లి, తదితర గ్రామాల పరిధిలో రహదారికి ఇరువైపులా ఎండి పోయిన చెట్లు ప్రమాద కరంగా మారి దర్శన మిస్తున్నాయి, ఇప్పటికైనా అధికారులు స్పందించి మోడుబారిన వృక్షాలు తొలగించి ప్రమాదకర పరిస్థితులను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలో విద్యార్థులు ప్రతిభ



**గోపాలపేట సూర్య:** హైదరాబాద్ సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలో మండల పరిధిలోని బుద్దారం గోపాల్పేట గ్రామ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు భవిష గోల్డ్ మెడల్, సామ్రాట్ సిల్వర్ మెడల్, సౌమ్యశ్రీ కాశ్య పథకం, మహన్న సిల్వర్ మెడల్, జోషిక్ రామ్ సిల్వర్ మెడల్, అండర్ టెన్త్ విభాగంలో రాగూర్ సిల్వర్ మెడల్, తేజ వర్ధన్ సిల్వర్ మెడల్, జయ భారతి సిల్వర్ మెడల్, సుశాంత్ గోల్డ్ మెడల్, శివ బాలాజీ గోల్డ్ మెడల్, సాయి ఆర్యన్ గోల్డ్ మెడల్, విగ్నేష్ గోల్డ్ మెడల్ ,హిమ వర్షిని కాస్యపధకం ,సాధించినట్లు తెలిపారు గెలుపొందిన విద్యార్థులకు మాస్టర్స్ జై నిఖిల్ యాదవ్ డి రాజు ఇన్స్ట్రక్చర్స్ జస్వంత్ పవన్ వాసుదేవా చంద్రశేఖర్లు అభినందించారు

## ఈనెల 11వ తేదీన పెద్దమందడిలో శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం



**పెద్దమందడి సూర్యన్యూస్:** పెద్దమందడి మండల కేంద్రంలోని ఈనెల 11వ తేదీన బుధవారం శివాలయం ఆవరణలో మహాశివరాత్రి సందర్భంగా శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి జంగం శివ స్వామి తెలిపారు శివ స్వాములు మాల ధరించిన అందరికీ శివ ఇరుముడి కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు బుధవారం శివాలయం దగ్గర ఉదయం 10 గంటలకు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు శివునికి అభిషేకాలు మరియు మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జంగం శివ స్వామి తెలిపారు

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం సర్పంచ్ వెంకటయ్య



**వంగూరు సూర్యన్యూస్:** ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని గ్రామసర్పంచ్ మల్లెపాకుల వెంకటయ్య అన్నారు. మండలంలోని కొండారెడ్డిపల్లి లో సోమవారం సర్పంచ్ మల్లెపాకుల వెంకటయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను గ్రామ ప్రజలు గ్రామ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటిలో కొన్నింటిని వెంటనే పరిష్కరించడం జరిగింది. గ్రామ సభలో వార్డు సభ్యులకు వివిధ శాఖలకు సంబంధించిన పనులను కేటాయించడం జరిగింది. వచ్చే గ్రామసభ లోపల కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే క్రమంలో పలువురిసలహాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలఎంపీడీవోబ్రహ్మాచారి ఉపసర్పంచ్ ఎనుముల వేమారెడ్డి పంచాయతీ సెక్రెటరీ కిషన్ సంబంధిత శాఖల అధికారులు వార్డు సభ్యులు చందు కృష్ణదేవమ్మ అనిత మమత గ్రామస్తులు రాఘవేందర్ వంశీ జంగయ్య శేఖర్ బాల్‌రాజ్ గణేష్తిరుపతి తదితరులు ప్రజలు హాజరయ్యారు.

## 108 అంబులెన్స్ తనిఖీ



**కోడేరు, సూర్యన్యూస్:** మండల కేంద్రంలోనీ 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహీద్, మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా మేనేజర్ శ్రీహరి సోమవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అంబులెన్స్ లోనిపరికరాలు వాటి పనితీరును, మందులు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో ప్రజలందరు అంబులెన్సు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో(ఈ ఎం టి)జయప్రకాష్ (పైలట్) మధు పాల్గొన్నారు.

## నేడు బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** నేడు(మంగళ వారం) మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఎస్బిఐ బ్యాంక్ ప్రజలకు అందించే సేవల పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరో జు ఎస్బిఐ నవాబుపేట బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఈ కేవైసీ, డిజిటల్ బ్యాంకింగ్, రుణాలు, ప్రభుత్వ పథకాలు, సైబర్ భద్రత,రైతులకు అగ్రి లోన్లు,పెన్షనర్లకు ప్రత్యేక సేవలు, సురక్షితమైన డిజిటల్ లావాదేవీల పట్ల బ్యాంక్ మేనేజర్ ఉదయం 9గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అవగాహన కల్పిస్తారని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## ఘనంగా ముగిసిన అబ్దుల్ రెహ్మాన్ ఉర్సు ఉత్సవాలు



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామంలో అబ్దుల్ రెహమాన్ ఉరుసు ఉత్సవాలు సోమవారం ముగిశాయి. మూడు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతూ చివర రోజు దర్గాలో స్వామివారికి భక్తులు పూలు, చదర్లు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ ఉత్సవానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు వచ్చిన భక్తులకు దర్గా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ దర్గా షరీఫ్ సాబర్ పాషా, దుప్పల్లి దర్గా షరీఫ్ కర్ణాకర్ గౌడ్, రోషన్ గౌడ్, రవి గౌడ్, మరియు దర్గా నిర్వాహకులు జి శంకర్, కమలాకర్, జి.సుదర్శన్, భగవాన్, గ్రామ సర్పంచ్ మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు

## ఓయూ ఇంటర్ కళాశాల గేమ్స్‌లో మహ్మద్ హుజేఫ్ షరీఫ్ ప్రతిభ



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ హుజేఫ్ షరీఫ్ ఈనెల 5వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో లార్డ్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాలలో జరిగిన ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్, గేమ్స్ లో ప్రతిభ చాటిన మహమ్మద్ హుజేఫ్ షరీఫ్ ను కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో −75కేజీల కేటగిరిలో కటా, కుమితే విభాగంలో బంగారు పతకాలు సాధించి వచ్చేనెల 19 నుంచి 21వ తేదీ వరకు జరిగే సౌత్ వెస్ట్ యూనివర్సిటీ టోర్నమెంట్కు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థిని పలువురు కరాటే మాస్టర్లు అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎండి.తాజుద్దీన్, ఎండి.నవీద్ బియబాని, తల్ల నాగేశ్వర్ రావు, ఉమర్ బిన్. తయ్యాబ్ కులేది , రోహిత్ కుమార్ పాల్గొన్నారు.

## వందేళ్లు దాటిన వృద్ధురాలి మృతి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో నడిగడ్డ తెప్ప ఈదమ్మ (101) నూట ఒక్క సంవత్సరాలు దాటిన వృద్ధురాలు చనిపోయింది, ఆమె భర్త వీరయ్య 23 ఏళ్ల క్రితమే చనిపోయారు, వారికి కుమారులు ఈదన్న, మల్లయ్య, ఎల్లయ్య, కృష్ణయ్య కుమారులు, అదే విధంగా కూతుళ్లు రాములమ్మ, అలివేలు, శాంతమ్మ ఉన్నారు, వారంతా హైదరాబాదులో వివిధ పనులు చేసు కుంటూ జీవనం చేస్తున్నారు, ఈ క్రమంలో వృద్ధురాలు ఈదమ్మ ఆదివారం రాత్రి చనిపోయింది, సోమవారం ఈదమ్మ మృతదేహాన్ని స్వగ్రామం పెద్దూరు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు, ఈదమ్మ మృతి పట్ల గ్రామస్తులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు, మృతురాలికి మనుమలు, మనుమరాలు ఉన్నారు

## ఈనెల 14 వరకు శివదీక్ష స్వాములకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్యన్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం శివదీక్షస్వాములకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలోని శివదీక్ష స్వాములతో పాటు ఇక్కడి నుంచి శ్రీశైలం వెళ్లే శివభక్తులకు ఈ నెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నప్రసాదం అందజేస్తామని తెలిపారు. సోమవారం రోజున సుమారు 900 మందికి అన్నప్రసాదం పంపిణీ చేసినట్లు చెప్పారు. మహాశివరాత్రి వరకు ప్రతిరోజూ స్వాములు మడితో కూడిన అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి దొడ్ల ఇందుమతి, ఎద్దుల మాధవి, హకీం విశ్వ ప్రసాద్, కాటన్ మిల్ అశోక్, అల్లంపల్లి శివకుమార్, జె. నవీన్ కుమార్, గగ్గలపల్లి సర్పంచ్ కే. ఉషారాణి, భార్గవి, భూపాల్ రెడ్డి, పలువురు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రకటించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని వివిధ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్‌వంశీకృష్ణ నగదు బహుమతులను సోమవారం ప్రకటించారు. పట్టణంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన వారికి మొదటి బహుమతిగా 20,000 రూపాయలు రెండవ బహుమతిగా 10,000 రూపాయలు మూడో బహుమతిగా 5,000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని మంచి మార్కులు సాధించి ఉపయోగించుకోవాలని సూచించారు.

## ఓటమి భయంతోనే జిల్లాల రద్దుపై సిఎం ప్రకటన

### - సి ఎం.ద్వంద విధానాలు మానుకోవాలి

### - కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే సిఎం రేవంత్‌రెడ్డి జిల్లాల పునర్విభజన ఉండదని ప్రక టించారని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ సోమవారం విలే కరులతో మాట్లాడుతూ అన్నారు. కానీ జిల్లాల రద్దు ఉండదు కొత్త జిల్లాల ఏర్పాటు అసలే ఉండదని ప్రకటిస్తూనే సి ఎం ద్వంద విధానాలు పాటిస్తు న్నారని విమర్శించారు.పుణ విభజన లేదన్నప్పుడు అవసరమైతే అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పడంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు.నిజంగా చిత్త శుద్ధి ఉంటే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కేవలం మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సి ఎం రేవంత్ అస్పష్ట ప్రకటన చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.కానీ తను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం సగం వికారాబాద్ జిల్లా ఉండడంతో జిల్లాల పునర్విభజన తెరపైకి తెచ్చారని అన్నారు.తన నియోజకవర్గం కోసం జిల్లాల పునర్విభజన జరిగితే నారాయణపేట జిల్లా ప్రజలే కాకుండా తెలంగాణ అన్ని జిల్లాల్లో అగ్గిరాజుకుంటుందని స్పష్టం చేశారు.నారాయణ పేట జిల్లా ఊరికే రాలేదని ఈ జిల్లా ప్రజలంతా ఏకమై ఉద్యమిస్తే లాఠీ దెబ్బలు తింటే అప్పటి ప్రభుత్వం జిల్లాను ప్రకటించిందని అన్నారు.అలాంటి జిల్లాను ఎత్తివేస్తే సహించే ప్రసక్తే లేదని మళ్ళీ జిల్లా అగ్నిగుండంగా మారుతుందని కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.సి ఎం ద్వందనీతినీ ప్రజలు గుర్తించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో బీజేపీని గెలిపించాలని అప్పుడే జిల్లా నిలబడుతుందని,జిల్లా ఆస్పత్రి పట్టణానికి వస్తుందని కోరారు

## 16.44 లీటర్ల మద్యం స్వాధీనం కేసు నమోదు

### - టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నారాయణ పేట టౌన్ పరిధిలో పోలీసుల తనిఖీలలో పెరపల్ల గ్రామానికి చెందిన సాయికుమార్ గౌడ్ అనే వ్యక్తి వద్ద నారాయణపేట పట్టణంలోని శాసనపల్లి రోడ్డు లో అక్రమంగా తరలిస్తున్న 16.44 లీటర్ల మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా అక్రమ మద్యం రవాణా, నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతా యని, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రణాళికతోనే పదిలో ఉత్తమ ఫలితాలు సాధ్యం



**కృష్ణ సూర్యన్యూస్:** విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధ్యమని ఎంఈఓ నిజముద్దీన్ అన్నారు. సోమవారం మండలంలోని కున్సి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఆకస్మికంగా సందర్శించి త్వరలో జరగబోయే పదవ పరీక్షలపై పది విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా సమయాపాలన, ఏకాగ్రతతో ప్రతి సబ్జెక్టుపై దృష్టి సారించి చదవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పది పరీక్షలపట్ల భయాన్ని, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పదో తరగతి తొలిమెట్టు అని తెలిపారు. పది పరీక్షల్లో తీసుకోవాల్సిన మెలుకువలు జాగ్రత్తలు సమాధాన పత్రం రాయడంలో పాటించాల్సిన పద్ధతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాల రికార్డ్ రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు అవసరమైన మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ 10 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరేందర్, ఉపాధ్యాయులు నర్సింహులు, గీతా ,స్వాతి, ఆరిఫ్, సుదర్శన్ ,రాధిక పాల్గొన్నారు.

## శాంతినగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించింది. పది సంవత్సరాలు అధికారంలో ఉండి అరాచకాలు జరిగితే ఇప్పుడు వచ్చిన ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ వచ్చింది అభివృద్ధి చేసుకుందాం అందరం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకపోతే మన బ్రతుకులు ఆగమైపోతాయి 11వ తేదీ మీ గుండెలపై చేయి వేసుకొని ఒక్కసారి ఆలోచించు మీకోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం, మీ గ్రామ అభివృద్ధి కోసం, మీ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి బంగారు మయంగా జరుగుతుందని అన్నారు హామీ ఇచ్చారు అలంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్. అభివృద్ధి విషయంలో మన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఏది అడిగిన కాదని అనరు మనముఖ్యంత్రి రేవంత్‌రెడ్డి అని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కొంకల నాగేశ్వర్ రెడ్డి జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ మాట్లాడుతూ శాంతినగర్ వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్. ఎస్.ఏ.సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీకి అన్ని వార్డుల నుంచి అభ్యర్థుల మద్దతు దారులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈర్యాలీతో వడ్డేపల్లి మున్సిపాల్టీని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది అనేది తీరిపోయింది. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ...! మొత్తం తెలంగాణ రాష్ట్రంలో గత మున్సిపల్ ఎన్నికల్లో గెలిసిన 3 మున్సిపాలిటీల్లో ఒకటి వడ్డేపల్లి అని కనుక వడ్డేపల్లి ప్రజలు అంటే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు . వడ్డేపల్లి మున్సిపాలిటీ లో ప్రజల అభివృద్ధి కోసం ఎంతకైనా వెళ్తా అని ముఖ్యమంత్రి నీ అడిగి మరిన్ని నిధులు తీసుకువస్తాం అని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చేతి గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని సంపత్ కుమార్ గారు ఓటర్లను కోరారు. కులం పేరున మతం పేరున మద్యం బాటిళ్లు డబ్బులను పంచి గెలవాలని బి.ఆర్.ఎస్ ఉ బిజెపి పార్టీలు చూస్తున్నాయని వారికి మీ ఓటు తో బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపాలిటీ లో పోటీ చేస్తున్న అభ్యర్థులు జోగులాంబ అమ్మవారి దేవాలయ మాజీ టెంపుల్ చైర్మెన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటి వైఎస్ చైర్మెన్ పచ్చర్ల కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు నాగరాజు, వడ్డేపల్లి మండల అద్యక్షులు రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు ఉన్నారు.

## ఎయిర్‌కండిషనర్ గుర్తుకు ఓటేసి గెలిపించండి

**- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్దే ధ్యేయం**

**- 54వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కె. జగదీష్**



**మహబూబ్‌నగర్, సూర్యన్యూస్:** ఎయిర్‌కండిషనర్ గుర్తుపై ఓటువేసి కార్పొరేటర్‌గా ఆదరించి గెలిపిస్తే తనకున్న అనుభవంతో డివిజన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి కార్పొరేషన్‌లో మొదటిస్థానంలో నిలుపుతానని







54వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కె. జగదీష్ అన్నారు. కార్పొరేటర్‌గా తనను ఆదరించి గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి అధిక నిధులు తీసుకొస్తానని చెప్పారు. కుమ్మరివాడి, మదీనమజీద్ ఏరియాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. అర్హులకు ఇల్లు, పింఛన్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. అమూల్యమైన ఓటు ఎయిర్‌కండిషనర్ గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### - కలెక్టర్ బి ఎం సంతోష్



**గద్వాల సూర్యన్యూస్:** అలంపూర్ ఆలయాల్లో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలంపూర్ శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 14 నుంచి 18 వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు తాగునీటి కొరత లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాతో పాటు, లైటింగ్ ఏర్పాట్లు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. తుంగభద్ర నది తీరాన గజ ఈతగాళ్లను నియమించి, అనుకోని పరిస్థితుల్లో భక్తులను రక్షించడానికి సిద్ధంగా ఉండేలా చూడాలన్నారు. పారిశుధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు. ఆర్టీసీ తరపున అదనపు బస్సులు నడిపేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రథోత్సవం నిర్వహించే ప్రాంతంలో రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని, అగ్నిమాపక శాఖ వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులకు అవసరమైన సేవలు అందించేందుకు వాలంటీర్లు, ఇతర సేవా సంస్థల సభ్యుల సహకారం తీసుకోవాలన్నారు. వీఐపీలు, ఇతర ప్రజాప్రతినిధులు దర్శనార్థం వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటోకాల్ ప్రకారం వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ ఆలయాల పరిసరాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరపున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును నియమిస్తున్నట్లు చెప్పారు. మహిళా భక్తుల సౌకర్యార్థం అదనంగా మహిళా కానిస్టేబుల్స్ ను నియమించనున్నట్లు పేర్కొన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తమ పోలీస్ సిబ్బంది ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తారని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, అలంపూర్ ఆలయాల కార్య నిర్వహణాధికారి దీప్తి, తహసిల్దార్ మంజుల, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

**వనపర్తి జిల్లా :** వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :** అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

**జోగులాంబగద్వాల జిల్లా :** ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**